




# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

మంగళవారం 2 జూన్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2







## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి





భానుపురి/తిరుమలగిరి

రైతులు పండించిన ధాన్యాన్ని గింజ లేకుండా పూర్తిస్థాయిలో పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పత్రికా విలేఖరుల సమావేశం లో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ మద్దతు ధరకు కొనుగోళ్లు చేపడుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 354 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అదనపు సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో 71 రైస్ మిల్లులను కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేయగా, మరో 22 మిల్లులను అదనంగా ధాన్యం సేకరణకు సిద్ధం చేసినట్లు వివరించారు. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికల కారణంగా కూలీల కొరత ఏర్పడటంతో ధాన్యం ఎగుమతులు, దిగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని మంత్రి తెలిపారు. అయినప్పటికీ రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. లారీల కొరతను అధిగమించేందుకు పోలీసు శాఖ సహకారంతో ఇసుక, సిమెంటు ఇతర అవసరాలకు వినియోగిస్తున్న లారీలను ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది కలుగకుండా రవాణాకు మళ్లించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పంట సీజన్‌లో అత్యధిక స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత రాష్ట్రానికి దక్కిందన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనుగోలు చేశామని చెప్పారు. రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన 48 నుండి 72 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు. భారతదేశంలో యాసంగి వరి ధాన్యంలో 63 శాతం తెలంగాణ నుంచే సరఫరా అవుతోందని, వరి ఉత్పత్తి, కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని జూన్ 4 నాటికి పూర్తిగా తరలించి కొనుగోలు ప్రక్రియను ముగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, డీఎస్‌ఓ మోహన్ బాబు, ఆర్డీఓవేణుమాధవరావు, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఏపీఎం లక్ష్మి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వై. చామంతి-నరేష్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






## అభిమానుల మధ్య పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఆయన నివాసంలో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.గ్రామాలు, పట్టణాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పటేల్ రమేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా పటేల్ రమేష్ రెడ్డి గుర్తింపు పొందారని కొనియాడారు.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలు, పట్టణాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి తనపై చూపిన అభిమానానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో మరింత బాధ్యతాయుతంగా ప్రజాసేవలో కొనసాగుతానని పేర్కొన్నారు. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 57 దరఖాస్తులు, డీపీఓ 6, మున్సిపాలిటీ 6, డిడబ్ల్యుఓ 4, మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 103 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఏవో, డిఎంహెచ్ఓ వెంకటరమణ,డి ఇ ఓ అశోక్, డి సి ఓ ప్రవీణ్, డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, ఎస్ సి సంక్షేమ అధికారి దయానందరాణి ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

## సమర్థవంతంగా పట్టణ ఆర్యవైశ్య ఎన్నికలు నిర్వహించిన సమన్వయ కమిటీ



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య ఎన్నికలు సమర్థవంతంగా ఎన్నికల సమన్వయ కమిటీ, సహకారంతో నిర్వహించినట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా ఒక ప్రకటనలో తెలిపారు. మే 15 ఎన్నికల నోటిఫికేషన్ దగ్గర నుండి మే 31 రాత్రి వరకు ఎన్నికల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సమర్థవంతంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరగడానికి కమిటీ సమర్థవంతంగా పనిచేసిందని ఆయన తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ నాటి నుండి ఎన్నికలు జరిగే వరకూ ఎన్నికల సమన్వయ కమిటీ సైనికుల్లా పనిచేశరని అన్నారు. ఎన్నికలు సమర్థవంతంగా నడవడానికి సహకరించిన ఎన్నికల నిర్వహణ కమిటీ వారికి, పోలీస్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు కర్నాటి కిషన్, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, కర్నాటి రవి, మాజీ అధ్యక్షులు మంచాల రంగయ్య, తోట శ్యామ్, ఈగ దయాకర్, వెంపటి సురేష్, తాప్సీ గాంధీ, మొరిశెట్టి ఉపేందర్, రాచర్ల కమలాకర్, గుండా శ్రీధర్, కొండా శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## ఉత్కంఠ రేపిన ఆర్యవైశ్య పట్టణ ఎన్నికలు



భానుపురి/సూర్యాపేట టౌన్

గత 15 రోజులుగా కొనసాగుతున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎన్నికలు అన్ని వర్గాలలో కలిగించాయి. స్థానిక ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎన్నికల ఫలితాలు రెండు రౌండ్లలో ఆదివారం అర్ధరాత్రి వరకు లెక్కింపు కొనసాగింది. పట్టణంలో సభ్యత్వం కలిగి ఉన్న 38 85 వైశ్య ఓటర్లు కాగా, 2115 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అభ్యర్థులకు లభించిన ఓట్ల వివరాలు.. బెలిదే శ్రీనివాసులు. 985, కలకోట లక్ష్మయ్య..871 కుక్కడపు శ్రీనివాసరావు..206, ఇతరులు 60, కాగా 50 ఓట్ల ను చల్లని ఓట్లుగా ప్రకటించారు. పోలైన ఓట్ల శాతం 54.45% కాగా బెల్లీ శ్రీనివాస్ 57 ఓట్లతో మెజారిటీ సాధించి అధ్యక్షునిగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి గుండా రమేష్ ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ ఎన్నికలలో ఎన్నికల నిర్వహకులుగా దేవరశెట్టి జనార్ధన్, నీలా శ్రీనివాస్, పీవీ లక్ష్మీనారాయణ, వనమాల వెంకటేశ్వర్లు, కే గురుమూర్తి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతను జిల్లా సమన్వయ కమిటీ కర్నాటి కిషన్, బండారు రాజా, బొమ్మిడి లక్ష్మీనారాయణ, చల్లా లక్ష్మీకాంత్, తోట శ్యామ్, రాచర్ల కమలాకర్, వెంపటి సురేష్, తప్సీ గాంధీ, ఈగ దయాకర్, మంచాల రంగయ్య తదితరులు అభినందించారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదుల పరిష్కారానికి కృషి



భానుపురి/ఎస్పీ కార్యాలయం

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పికి ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుంది





భానుపురి/సూర్యాపేట రూరల్

ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు. సోమవారం సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ది దారులు చేగోని సులోచన అంజయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తుచేశారు. ప్రతీ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదోడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం” అని పేర్కొన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని సర్వోత్తమ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఆవిర్భావ ఏర్పాట్లు





భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

నేడు జరుగనున్న తెలంగాణ ఆవిర్భావ వేడుకలను సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఏర్పాట్లను పరిశీలించారు. మీరు వెంట పలువురు అధికారులు ఉన్నారు.

## ఘనంగా దర్శి ప్రవీణ్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



భానుపురి /వనపర్తి

శ్రీ వాసవి సేవా సమితి తెలంగాణ రాష్ట్ర యువజన కోఆర్డినేటర్ దర్శి ప్రవీణ్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పుట్టినరోజు వేడుకల్లో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమము ముఖ్య అతిధిగా శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి హాజరై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాను నాగేంద్రం, మారం అశోక్ గుప్తా, శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి పట్టణ అధ్యక్షుడు మారం గోవిందు గుప్తా వాసవి క్లబ్ అధ్యక్షుడు ఆకుతోట రాఘవేందర్ శ్రీ వాసవి సేవా సమితి సభ్యులు స్వామి దాచ సంతోష్, కటకం సాయి కృష్ణ, మణిదీప్ చిగుళ్లపల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి నేతపై వేసిన ఫ్లెక్సీలు ఓ దుర్మార్గపు చర్య



భానుపురి/సూర్యాపేట టౌన్

తెలంగాణ ఉద్యమ నాయకుడు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు,బీజేపీ రాష్ట్ర ప్రముఖ నాయకులు. ఈటెల రాజేందర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దుర్మార్గపు చర్య అని బీసీ సంఘ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ అన్నారు.రాజకీయంలో అవగాహన లేని వ్యక్తులు రాత్రికి రాత్రే దొంగ చాటుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుద్రోవ పట్టించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ తప్పుడు చర్యను ఖండిస్తున్నట్లు చెప్పారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం పాటు శాసన సభ్యులుగా, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగాడని వివరించారు. రాజేందర్ ఎదుగుదలను జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులే ఈ దుర్మార్గపు చర్యకు పాల్బడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.వారిని గుర్తించి శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వంలో విలీన ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి



భానుపురి /సూర్యాపేట

ప్రభుత్వం ఆర్టీసీ సమయ సందర్భంగా కార్మిక సంఘాలతో జరిగిన చర్చల్లో హామీ మేరకు కార్మికులను ప్రభుత్వం విలియం చేస్తామని ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్, టి యం యూ (ఎ)రాష్ట్ర కమిటీల “ డిమాండ్స్ డే”పిలుపులో భాగంగా స్థానిక సూర్యాపేట డిపో వద్ద డిమాండ్ బ్యాడ్జీలు,ఎర్ర బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డు లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న ఈ కార్మికుల విలీన ప్రక్రియ ప్రకటనపై ప్రభుత్వం తాత్సరం చేస్తుందని వెంటనే ప్రక్రియను ప్రారంభించేలా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు, విలీన కమిటీ వేసి కమిటీలో అన్ని రిజిస్టర్ కార్మిక సంఘాలను భాగస్వామి చేయాలని కోరారు. తెలంగాణ బతుకులు మారుతాయి అని ఆశించిన కార్మికుల ఆశలు అడి ఆ యశలయ్యాయని ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు,, పాతకాలం నాటి రూల్స్ ని పాటిస్తూ చిన్న చిన్న పొరపాట్లకు కూడా ఉద్యోగం పోయేటువంటి పరిస్థితి ఏర్పడిందని,, మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం వల్ల అనేక మంది కార్మికుల ఉద్యోగాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజల ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం



భానుపురి/డీఎస్పీ కార్యాలయము

సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపినారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

భానుపురి/సూర్యాపేట

శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి జూన్ ఒకటి నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు తప్పవు అని సూచించారు. నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.

## జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డికి ఉత్తమ ప్రతిభ అవార్డ్



భానుపురి/సూర్యాపేట టౌన్

జూన్ రెండవ తేదీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుల్లో జిల్లా పోలీసులకు ఉత్తమ సేవా పతకం, సేవ పతకాలు లభించాయి. జిల్లా అదనపు ఎస్పీ గ్రామ బాధ్యతలు నిర్వహిస్తున్న యు రవీందర్ రెడ్డి కి రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పతకం లభించింది. సిసిఎస్ ఏఎస్ఐ వెంకన్న, డిసిఆర్బి కానిస్టేబుల్ శ్రీధర్, ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణయ్య, ఏఆర్ కానిస్టేబుల్ మధుమోహన్ లకు సేవా పథకాలు వచ్చాయి..ప్రతిభ అవార్డులు పొందిన సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ అభినందించారు. ఉత్తమ సేవలకు ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని అన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సేవలు అందించాలని కోరారు.